31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 28 అక్టోబర్ 2025 పేజీలు : 8

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

◆జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 27 :** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్ బి.ఎస్ లత స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన 2లో

## ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- ◆విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- ◆మహిళల భద్రతకు ప్రాధాన్యం
- ◆నేరాల నియంత్రణకు కఠిన చర్యలు
- ◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 27 :** పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని, విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ లోని వివిధ విభాగాలు, రికార్డులు, రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, జనరల్ డైరీ, ఆర్మ్ రూమ్, స్టోర్స్, లాకప్ రూమ్లను పరిశీలించారు. పెండింగ్లో ఉన్న కేసులను రివ్యూ చేసి, విచారణలో ఉన్న కేసుల పురోగతిపై సమీక్ష జరిపారు. స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలి. ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోల్చుకుంటే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని, ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల వ్యసన నిర్మూలన, యువతలో చట్టం పట్ల గౌరవం పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కేసుల విచారణలో స్పీడ్ ఇన్వెస్టిగేషన్, సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్నమహిళా కానిస్టేబుళ్లను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ స్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్,క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ఉంచుకోవాలని,ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా ఉంటూ విధి నిర్వహణలో 2లో

### జిల్లాలోని మద్యం దుకాణాల

## లైసెన్స్ దారుల ఎంపిక

◆డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 27 :** ఎ 4 దుకాణాల మద్యం దుకాణాల కోసం లాట్ల డ్రాను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సమక్షంలో జగిత్యాల పట్టణంలోని విరూపాక్షి గార్డెన్ లో నిర్వహించారు.డ్రా నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ లు పెద్ద ఎత్తున బందోబస్తును ఏర్పాటు చేశారు.రాష్ట్ర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు గత నెల 26 నుండి ఈ నెల 23 వరకు జగిత్యాలలోని ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్లో స్వీకరించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 71 మద్యం దుకాణాలకు డ్రా నిర్వహిస్తుండగా,1966 దరఖాస్తులు 2లో

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 27 :** జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం సారంగాపూర్ మండలానికి చెందిన 12 మంది లబ్దిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖానాలు మంజూరు చేయించానని, నూతన ఆస్పత్రి నిర్మాణానికి రూ.200 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రుల వైద్య సేవల సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో కలసి పని చేస్తూ జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా సభ్యులు ముప్పాల రాంచందర్ రావు, మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి, గుర్రాల రాజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, సాక్స్ చైర్మన్ నరసింహ రెడ్డి, మండల నాయకులు ఢిల్లీ రామారావు, రవీందర్ రావు, శేఖర్ గౌడ్, నారాయణ రావు, మద్దెల ఆనంద్, ఆకుల తిరుపతి, తిరుపతి, మల్లేశం, సంతోష్, ముల్లేష్, మ్యాకల శేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిరాజేసిన గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య

◆ఎమ్మెల్యే కౌశిక్ స్పందించిన తీరుపై రాజకీయ వర్గాల్లో చర్చ



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

భీమదేవరపల్లి మండలం వంగర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో పదో తరగతి విద్యార్థిని శ్రీ హర్షిత ఆత్మహత్య హుజురాబాద్ లో అగ్గి రాజేసింది.శ్రీ హర్షిత హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని కావడం దీనికి కారణమైంది. శుక్రవారం ఉదయం వంగర గురుకుల పాఠశాల హాస్టల్లో విద్యార్థిని ఆత్మ హత్య చేసుకోవడం సంచలనం రేపిన విషయం తెలిసిందే.ఈ సంఘటన రాష్ట్రంలోనే సంచలనం సృష్టించింది. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో ఉన్నప్పటికీ హుటాహుటిన హుజురాబాద్కు చేరుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టర్లతో మాట్లాడి పోస్టుమార్టం చేయించేందుకు కృషి చేశారు.అనంతరం ఆమె మృత దేహాన్ని చేతుల్లో పట్టుకొని స్థానిక అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకొని ఆందోళన నిర్వహించారు.దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. అంతకుముందే ఆసుపత్రి వద్ద కౌశిక్ ను పోలీసులు అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు.అయినా ఆయన వెనక్కి తగ్గలేదు.కౌశిక్ తన పార్టీ కార్య కర్తలతో ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఆవేశంగా అంబేద్కర్ కూడలి వద్దకు చేరుకున్నారు.ఒకవైపు విద్యార్థిని మృతితో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకోవడం, అక్కడ విషాద,ఆవేశపూరిత ఉద్రిక్త వాతావరణం..మరోవైపు శోకసంద్రంలో కుటుంబ సభ్యులు బంధువులు, మరోవైపు ఆవేశంగా కౌశిక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం..ఇంకోవైపు పోలీసులు రంగంలోకి దిగడంతో కొద్దిసేపు ఏం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది.నిజానికి కౌశిక్ రెడ్డి ఇక్కడికి 2లో

## హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 27 :** జగిత్యాల పట్టణంలోని ఓ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో జరిగిన తోట శేఖర్ అనే వ్యక్తి హత్య చేసిన కేసులో నిందితుడు సామండ్ల మహేశ్ అనే వ్యక్తికి జీవిత ఖైదు తో పాటు రూ.5000 రూపాయల జరిమానా విధిస్తూ సోమవారం న్యాయమూర్తి రత్న పద్మావతి తీర్పు వెలువరించారు. జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ వాడ కు చెందిన తోట శేఖర్, బీట్ బజార్ కి చెందిన మహేశ్ కు పాత గొడవలు ఉండేవి. ఈ నేపథ్యంలో పాత గొడవల మనసులో పెట్టుకొని మహేశ్ శేఖర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో 2023 అక్టోబర్ 16 న రాత్రి ఒంటిగంట సమయంలో శేఖర్ కు అతిగా మద్యం త్రాగించి కత్తితో పొడిచి హత్య చేశాడు. మృతుని బార్య ఫిర్యాదు మేరకు జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి తోట శేఖర్ ను హత్య చేసిన నిందితుడు అయిన సామండ్ల మహేష్ ను గుర్తించి అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టగా సాక్షులను విచారించిన తరువాత నిందితునిపై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు తో పాటు రూ. 5000 రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి రత్న పద్మావతి తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలీసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేసులో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన పీ.పీ మల్లికార్జున్, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ లు కిషోర్ సియంసి ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్, సియంసి కానిస్టేబుల్ కిరణ్ కుమార్ లను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## 29న నగరంలో సైకిల్ ర్యాలీ

**చురకలు ప్రతినిధి,హనుమకొండ అక్టోబర్ 27 :** పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న కార్యక్రమాలలో తమ వంతు బాధ్యతగా 29న బుధవారం ఉదయం 6గంటలకు ట్రైసిటీ రైడర్స్ అసోసియేషన్, ఏజే పెడల్స్ సంయుక్తంగా సైకిల్ ర్యాలీ హనుమకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుండి మట్టేవాడ పోలీస్ స్టేషన్ వరకు పోలీస్ అమరవీరులను స్మరిస్తూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ట్రై సిటి రైడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ఏజే పెడల్స్ జయంత్ సంయుక్తంగా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం నిరంతరం వారి సేవలు కొనసాగిస్తున్న పోలీస్ సిబ్బందికి సంఘీభావంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, విధినిర్వహణలో అమరులైన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరుగుతుందని,ఇది ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట పట్టణ పరిధి లో గల సైకిలిస్టులు బాధ్యతగా తప్పనిసరిగా పాల్గొనవలసిందిగా కోరారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అనుమాండ్ల విద్యాసాగర్,గోపి,జయరాజ్,జయంత్,శ్రేయాస్, అఖిల్, నిఖిల్, వెంకట్, రాజు, సుదర్శన్, సదాశివ రెడ్డి,శ్రీహరి,సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, అలెగ్జాండర్, హర్షవర్ధన్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జిల్లాలోని మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక

**మొదటి పేజీ తరువాయి...** వచ్చాయని వెల్లడించారు.71 మద్యం దుకాణాలలో ఎస్ సి సామాజిక వర్గానికి 8, గౌడ వర్గానికి 14, ఓపెన్ కేటగిరీలో 49 మద్యం దుకాణాలు కేటాయించడం జరిగిందని వివరించారు.ఎంపికైన నూతన నిర్వాహకులు డిసెంబర్ 1 నుండి కొనసాగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి




**మొదటి పేజీ తరువాయి...**ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగాతగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంచి టీమ్..మా ప్యానల్‌ను ఆశీర్వదించండి..

**-స్మార్ట్ అర్బన్ బ్యాంకుగా తీర్చిదిద్దుతాం**
**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**




**చురకలు విలేఖరి, కరీంనగర్, అక్టోబర్, 27 :** ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రచారం..వాకర్స్, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం గతంలో అర్బన్ బ్యాంకు పాలకవర్గంలో పని చేసిన వారే అవినీతి వ్యవహారాలపై ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకొని ఎన్నికలు ఆపి మళ్లీ కొత్తగా తమకు ఓట్లు వేయాలని కోరడం విచిత్రంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. నిజాయితీగా నీతిమంతంగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన మంచి టీమ్ మా ప్యానల్ అభ్యర్థులకు అర్బన్ బ్యాంక్ ఓటర్లు, వాకర్సు వివిధ సంఘాల ప్రతినిధులు ఓట్లు వేసి ఆశీర్వదించాలని కోరారు.సోమవారం ఉదయం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి వెలిచాల రాజేందర్ రావు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్సు, వివిధ సంఘాల ప్రతినిధులతో పాటు పలువురుతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తమ ప్యానల్ అభ్యర్థుల నిబద్ధత నమ్మకము ఆలోచన తీరు వ్యవహార శైలి అన్ని గమనించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు వారికి సూచించారు. తమ ప్యానెల్ గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారికి రాజేందర్ రావు వివరించారు. పాత పాలకవర్గ సభ్యులను కాకుండా మంచి టీం సభ్యుల గల మా ప్యానల్ ను అర్బన్ బ్యాంక్ ఓటర్లు ఆదరించాలన్నారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ గత ఏనిమిది సంవత్సరాలుగా అర్బన్ బ్యాంకు ఎన్నికలు జరగలేదన్నారు. గతంలో పాలక వర్గంలో పనిచేసిన వారే అవినీతి వ్యవహారాలపై ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుని కోర్టులో కేసు వేసి ఎన్నికలు జరగకుండా చేశారని ఆరోపించారు. మళ్లీ ఏమి ఎరగనట్టు మేమే నీతిమంతులం మంటూ ముందుకొచ్చి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో మళ్లీ వారే ఓట్లు అడగడం విచిత్రంగా ఉందని రాజేంద్రరావు పేర్కొన్నారు. మంచి టీమ్ తమ ప్యానల్ అభ్యర్థులను ఖాతాదారులు సభ్యులు ఓట్లు వేసి గెలిపించాలనీ, ఒక్క ఛాన్స్ ఇచ్చి చూడాలని విజ్ఞప్తి చేశారు. అర్బన్ బ్యాంకులో చిన్న అవినీతి మరక అంటకుండా సేవలందిస్తామనీ, లాభాపేక్ష.. రాజకీయ ప్రమేయం లేకుండా ఖాతాదారులకు అత్యుత్తమ సేవలందించి స్మార్ట్ అర్బన్ బ్యాంకు గా తీర్చిదిద్దుతామని రాజేంద్రరావు హామీ ఇచ్చారు. అర్బన్ బ్యాంకు అభివృద్ధిలో మా తండ్రి మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే జగపతిరావు గణనీయమైన పాత్ర ఉందన్నారు. నాలుగు సార్లు సొంతంగా ప్యానల్ ఏర్పాటు చేసి గెలిపించుకున్న ఘనత జగపతిరావుకే దక్కుతుందన్నారు. అర్బన్ బ్యాంకు చైర్మన్ గా రెండుసార్లు ముద్దసాని కనకయ్య, ఒకసారి బొమ్మరాతి రాజేశం మరొకసారి డి శంకర్ కు అవకాశం కల్పించారని తెలిపారు. అర్బన్ బ్యాంకు ను అభివృద్ధి చేసేందుకు తాపత్రయం తమకు ఉందనీ, ఆ అవకాశం అర్బన్ బ్యాంకు ఓటర్లు ఇవ్వాలని రాజేంద్ర రావు కోరారు. నిబద్ధత నిజాయితీతో పాలకవర్గంతో పని చేయించి తెలంగాణలోనే ఉత్తమ అర్బన్ బ్యాంకు గా తయారు చేస్తామని అగ్రగామిగా నిలుపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిపల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి మాజీ కార్పొరేటర్ కోటగిరి భూమా గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆకుల ఉదయ్, అనంతుల రమేష్, బట్టు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిరాజేసిన గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య

**మొదటి పేజీ తరువాయి...**
చేరుకుంటున్న విషయం, ఆం దోళన చేసే విషయాన్నీ కూడా పోలీ సులు ఊహించలేకపోయారు. కేవలం రెండు గంటల్లోనే ఆయన హైదరాబాదు నుండి హుజూరాబాద్ చేరుకొని ఆందోళన నిర్వహించడం గమనార్హం.

**కౌశిక్ కు పొలిటికల్ మైలేజ్?**

వంగర గురుకుల పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న అంశాన్ని లేవనెత్తడంలో,ప్రజాక్షేత్రంలో పోరాడడం లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సఫలీకృతుడైనట్లు చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.సమయానుకూలంగా సందర్భానుసారంగా ఆయన స్పందించారని విమర్శకులు సైతం ప్రశంసిస్తున్నారు.గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై ప్రశ్నించడం ప్రతిపక్ష నేత బాధ్యత అని ఆయన సరైన విధంగానే స్పందించారని పలువురు వ్యాఖ్యానించారు. విద్యార్థిని ఆత్మహత్యకు ప్రిన్సిపాల్ సిబ్బంది కారణమని రాంపూర్ గ్రామస్తులు ఆరోపించారు.ఎమ్మెల్యే స్వయంగా వచ్చి స్పందించిన తీరును వారు ప్రశంసించారు.ఆపదలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించడం, దగ్గరుండి పోస్ట్ మార్టం నిర్వహింపచేయడం,విద్యార్థిని మృతదేహాన్ని చేతులతో పట్టుకొని తీసుకు వెళ్లడం తదితర చర్యలతో ఆయన అక్కడున్న వారిని కదిలింప చేశారు.ఇలాంటి సంఘటనఎక్కడ జరిగిన తాను ముందుంటానని ఆయన చెప్పకనే చెప్పారు. ప్రభుత్వంపై పోరాడేందుకు ఎంతకైనా ఎలాంటి చర్యలకైనా పోరాటానికైనా సిద్ధమని ఆయన తన చర్యలతో బయటపెట్టారు.మరోవైపు సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ పై కూడా కౌశిక్ రెడ్డి విమర్శల వర్షం కురిపించి అధికార పక్షాన్ని ఇరుకున పెట్టారు.ఏది ఏమైనా ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్పందించి..అందరి దృష్టిలో పడడంతో పాటు సమస్యను బయట ప్రపంచానికి వివరించి హైలైట్ చేయడంలో యువత ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తన రాజకీయ చతురతను,వాడిని వేడిని ప్రదర్శిస్తున్నారని, ఇది ప్రజాక్షేత్రంలో ఎదగాలనుకునే వారికి అవసరమని బీఆర్ఎస్ నేతలు పూర్తిగా సమర్థిస్తున్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి



**మొదటి పేజీ తరువాయి...**
క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. అనంతరం ఎస్పీ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రాములు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోరుట్ల, మెట్ పల్లి సిఐలు సురేష్, అనిల్ కుమార్, ఎస్సైలు చిరంజీవి, రామచందర్, శ్రీధర్ రెడ్డి, నవీన్, కిరణ్ కుమార్, రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో డిగ్రీ విద్యార్థి దుర్మరణం

**-హుజురాబాద్‌లో విషాదం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 27 :** హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్డులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో డిగ్రీ చదువుతున్న యువకుడు దుర్మరణం పాలయ్యాడు. పోలీసుల కథన ప్రకారం పట్టణంలోని కాకతీయ కాలానికి చెందిన వేములవాడ అక్షయ్ సాయి (18) అనే విద్యార్థి తన స్నేహితుడిని కలిసేందుకు ద్విచక్ర వాహనంపై రంగాపూర్ గ్రామానికి వెళు తుండగా.. అదే సమయంలో రోడ్డుపై డివైడర్లలో మట్టి పోసి ఎందుకు మునిసిపాలిటీ ట్రాక్టర్ నిలిపి ఉండడంతో.. ఆ ట్రాక్టర్ ను ఢీకొనడంతో.. అక్కడికక్కడే మృతి చెందాడు. అక్షయ్ సాయి మృతితో హుజూరాబాద్లో విషాదం నెలకొంది. కుటుంబ సభ్యులు రోధించిన తీరు పలువురిని కంట తడి పెట్టించింది. అక్షయ్ సాయి కరీంనగర్ లోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతదేహాన్ని హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (27) :** కోనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోవాలనీ జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు అన్నారు. సోమవారం మండలం లోని డబ్బా గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కఫెడ్ అధ్వర్యంలో ప్రారంభించారు. ఈసందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ రైతులు మెక్కజోన్న పంటను 14 తెమతో తెచ్చి రుపాయలు క్వింటాలుకు 2400 పోందలన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, డైరెక్టర్ బుస రాజేశ్వర్, భూక్య రాజేందర్, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేశెట్టి జీవన్, జనశంకర్, దుద్దుల లింగన్న,మార్కఫెడ్ సిబ్బంది జెట్టి నర్సయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాలకు కార్తీక శోభ

**-శివయ్యకు పంచామృత అభిషేకాలు**
**-ప్రత్యేక అలంకరణలో స్వామి వారు,అమ్మవారు**
**-11,365,1008 ఒత్తులు వెలిగించిన మహిళలు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (27) :** కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా శివాలయాలకు కార్తిక శోభ నెలకొంది భక్తులు గోదావరి నదిలో పుణ్యసాన్నలు ఆచరించి సమీపంలోని శివాలయాలలో స్వామివారికి పంచామృత అభిషేకాలను నిర్వహించి ప్రత్యేక పుజలు నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యమాపూర్, పక్కిర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్, ములరాంపూర్ ,ఎర్దండి, కోమటి కొండాపూర్, వర్ష కొండ, కోజకొత్తూరు, కేశపూర్, డబ్బా, అమ్మక పేట్, ఇబ్రహీంపట్నం, ఎర్రపూర్ గ్రామాలలో సోమవారం శివాలయాలలో పంచామృత అభిషేకాలు అనతరం ప్రత్యేక అలంకరణ కార్యక్రమం జరిగింది. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసి భక్తులకు ప్రత్యేక హారతులు ఇచ్చి ఆశీర్వచనాలు చేశారు. మహిళలు పలు రకాల పిండి 11,365,1008 ఒత్తులు వెలిగించి మెక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామల ప్రజలు,భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ముున్సిపాలిటీలకు భారీ నిధుల మంజూరుపై

# ప్రముఖుల చిత్రపటాలకు పాలాభిషేకం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 27 :** కోరుట్ల మున్సిపాలిటీకి యూఐడీఎఫ్ పథకంలో భాగంగా రూ.18 కోట్ల 70 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుక నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ యువ నేత రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కోరుట్ల మున్సిపాలిటీ 33 వార్డుల అభివృద్ధి కోసం రూ.18.70 కోట్ల నిధులు మంజూరు చేయడం ప్రజల అభ్యున్నతికి దారితీస్తుంది. ఈ నిధులను పారదర్శకంగా వినియోగించాలి,"అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎం.ఏ. నయీమ్, సీనియర్ నాయకులు అన్నం అనిల్, ఎలిశెట్టి భూమారెడ్డి, రిజ్వాన్ పాషా, జిందం లక్ష్మీనారాయణ, ఆడెపు మధు, బలిజ రాజిరెడ్డి, బద్ది మురళి, ఏఆర్ అక్బర్, లక్ష్మణ్ వసీం, నర్సయ్య, తెడ్డు విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 27 :** రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ పట్టణంలోని శివాజీ నగర్, మండలంలోని మహితాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు బేతి మోహన్ రెడ్డి,ఆర్ఐ లు పద్మయ్య,దేవాదాసు, సీఈవో రవికుమార్, నాయకులు గోపి రాజారెడ్డి,తలారి రాజేశ్,రాజారెడ్డి, డైరెక్టర్లు కొల్ల నారాయణ,కైరం రమణ,పాలడుగు నర్సింహారెడ్డి,సెంటర్ ఇంచార్జి లు తిరుపతి,మహేష్, శంకర్,రాజేష్,భూమేష్,ప్రశాంత్ రైతులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం ఎంపిడిఓగా గణేష్



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (27) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా సోమవారం చిప్ప గణేష్ బాధ్యతలు స్వీకరించారు. గ్రుపు 1 ద్వారా గణేష్ ఇబ్రహింపట్నం ఎంపిడిఓ గా రాగ ప్రస్తుతం ఇక్కడ పనీచేస్తున్నా ఇంచార్జి ఎంపీడీవో మహమ్మద్ సలిం తిరిగి సారంగాపుర్ ఎంపీఓ గా వెళ్ళారు. కాగ ఎంపీడీఓ ను కార్యలయ సిబ్బంది సాదరంగా అహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వెల్గటూర్ ఎంపీడీఓగా పాడి వెంకట్ ప్రసాద్



**చురకలు,విలేఖరి,వెల్గటూర్, అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ నూతన ఎంపీడీఓ గా పాడి వెంకటప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకుఅందుబాటులో ఉంటూ, అధికారుల సహాయ, సహకారాలతో మండల అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఆయనకుసాధర స్వాగతం పలికారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామంలో సోమవారం56ఆవులు,ఎద్దులు,82 గేదెలకు,తాళ్ల కొత్తపేటలో 9,ఆవులు, ఎద్దులు,68గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిని శ్రీప్రియ తెలిపారు. ఈకార్యక్రమం లో, రామగిరినందయ్య,మల్లయ్య, సత్తయ్య, మల్లేశం, తిరుపతి బాబా, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో నిందితునికి 20 ఏళ్ల జైలుశిక్ష

**-బాధిత మైనర్ బాలికకు రూ.7లక్షల నష్టపరిహారం**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2023లో ఓ మైనర్ బాలికపై కటుకురి అశోక్ అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడగా ఈ కేసులో నిందితుడైన అశోక్ కు 20 ఏళ్ల కఠిన కారాగార జైలుశిక్ష, రూ.10వేల జరిమానా, బాధిత మైనర్ బాలికకు రూ.7 లక్షల నష్టపరిహారం చెల్లించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్న పద్మావతి సోమవారం తీర్పు వెలువరించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2023లో కటుకూరి అశోక్ అనే వ్యక్తి ఓమైనర్ బాలికపై అత్యాచారం చేయగా, నిందితుడిపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్లో ఫోక్సో చట్టం కింద కేసు నమోదైంది. నిందితుడైన కటుకురి అశోక్ ను పోలీసులు కోర్టులో హాజరు పర్చగా కేసును విచారించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.రత్నపద్మావతి సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడి పై నేరం రుజువు కావడంతో నిందితుడైన అశోక్కు 20 ఏళ్ల కఠిన కారాగార జైలుశిక్ష, రూ.10వేల జరిమానా, బాధిత మైనర్ బాలికకు రూ.7 లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన సిసి చీటి రామకృష్ణరావు, విచారణాధికారులు కృష్ణకుమార్, కిషోర్,రమణమూర్తి, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ కెవి. సాగర్, సిఎంఎస్ కానిస్టేబుళ్లు శ్రీధర్, కిరణ్ కుమార్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,అభినందించారు.

# పట్టు తప్పితే పట్టాలేక్క లేరు....!

**-గాడి తప్పుతున్న విద్యార్థులు,యువకులు**
**-తల్లిదండ్రుల అతి గారాభమే కారణమా...?**
**-చెడు అలవాట్లు,చెడు వ్యసనాలకు ఆకర్షణ**
**-విద్యార్థుల ప్రవర్తనతో దిగజారుతున్న ఉపాధ్యాయుల విలువలు**
**-పెడదారి పడుతున్న యువతకను దారిలో పెట్టాల్సిందదెవరు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (27) :** ఒకనాడు క్రమశశిక్షణలకు, ఉన్నత విలువలకు నిలయాలుగా ఉన్న విద్యా సంస్థలు నేడు విద్యార్థుల అదుపుతప్పిన ప్రవర్తనతో గాడి తప్పుతున్నాయి. ఇటీవల వెలుగు చూస్తున్న పరిణామాలు సమాజ గమనానికి ప్రమాద ఘంటికలుగా మారనున్నాయి.ఫ్యాషన్ పేరుతో వస్తున్న వింత హెయిర్ స్టైల్స్,చిరిగిన,చిల్లులు పడ్డ జీన్స్ ఉపాధ్యాయులను సైతం లెక్కచేయని ధోరణి విద్యా వ్యవస్థను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.ఎంత హెచ్చరించిన మార్పు రాకపోవడంతో, ఉపాధ్యాయులు సైతం నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సిన దుస్థితి నెలకొంది.ఈ పరిణామాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీసులు, వైద్యులను సైతం ఆందోళనలు గురి చేస్తున్నాయి. విద్యార్థుల్లో భయం,గౌరవం కరువవడంతో మత్తు పదార్థాలకు అలవాటు పడడం,సిగరెట్ తాగడం,బైకపై ముగ్గురు అతి వేగంగా నడవడం, ప్రమాదాలకు కారణం కావడం వంటి సంఘటనలు పెరుగుతున్నాయి.రాత్రి ఆలస్యంగా ఇంటికి చేరుకుని,ఉదయం ఆలస్యంగా లేవడం,ఉపాధ్యాయులను బెదిరించడం వంటి ఘటనలు తీవ్రమైన సామాజిక సమస్యకు అద్దం పడుతున్నాయి.గురువును గౌరవించని సమాజం వినాశనానికి గురవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**ఉపాధ్యాయుల చేతులు కట్టేసి, మమ్ములనే కొడతారా? అనే వింత ధోరణి ని మొన్న చూసాము....**

పిల్లలకు చదువు చెప్పే విషయంలో ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. కొట్టద్దు తిట్టద్దు కనీసం ముందలించద్దు, ప్రేమతో చెప్పాలి వంటి నిబంధనలు వారి పనిని మరింత కష్టతరం చేస్తున్నాయి.హోమ్ వర్క్ అడిగినా,క్రమశిక్షణ కోసం కఠినంగా వ్యవహరించినా చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవాల్సి వస్తుందన్న భయం టీచర్లను వెంటాడుతోంది. ఏ చిన్న ఫిర్యాదు వచ్చినా ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో పిల్లల కంటే సార్లకే భయం ఎక్కువగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. క్రమశిక్షణ రావాలంటే దండించాలి, భయభక్తులు ఉండాలనే వాదన బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో, ఈ నిబంధనలు విద్యా ప్రమాణాల పతనానికి పరోక్షంగా కారణమవుతున్నాయనే విమర్శ ఉంది.

**అతి గారాబం....**

పిల్లల మార్పునకు 40శాతం తల్లిదండ్రులే కారణం నేటి పిల్లలు చెడిపోవడానికి స్నేహితులు, ఫోన్లు, మీడియా 60శాతం కారణమైతే. 40శాతం తల్లిదండ్రులే బాధ్యత వహిస్తున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు.మావాడు చదవకున్నా పర్వలేదు. కొట్టవద్దు అని కొంతమంది తల్లిదండ్రులు అనడం,సొంత డబ్బుతో వింత హెయిర్ స్టైల్స్ చేయించడం వంటి చర్యలు క్రమశిక్షణ లోపానికి పరోక్షంగా సహకరిస్తున్నాయి.

**సోమరిపోతులుగా మార్చుతున్న అలవాట్లు ....**

పిల్లలు తమ సొంత లంచ్ బ్యాగులు శుభ్రం చేసుకోకపోవడం, చిన్నపాటి ఇంటి పనుల్లో తల్లిదండ్రులకు సహాయం చేయకపోవడం, ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా లేవడం వంటి అలవాట్లు పిల్లలను సోమరిపోతులుగా మారుస్తున్నాయి.

**స్టేటస్ భ్రమ...**

బయట తమ హోదా గొప్పగా కనిపించాలనే రిచ్ లుక్ స్టేటస్ భ్రమలో తల్లిదండ్రులు తమ పిల్లల చేత ఇంటి పనులు చేయించడం మానుకుంటున్నారు.ఈ అతి ప్రేమ, అజ్ఞానం వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి.

**ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం....**

విలువలు కోల్పోతున్న యువతకి క్రమశిక్షణ లోపం కేవలం ప్రవర్తనకే పరిమితం కాకుండా,యువత ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫాస్ట్ ఫుడు అలవాటు పడడం, సమతుల్య ఆహారం తీసుకోకపోవడం, పెరుగు ,మజ్జిగ వంటి ఆరోగ్యకరమైన వాటిని నిర్లక్షం చేయడం వల్ల అల్సర్, బీపీ చిన్న వయసులోనే అద్దాలు వాడటం కంటి సమస్యలు, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. కష్టం, డబ్బు, సమయం, ఆరోగ్యం తెలియకపోవడం కారణంగా యువత 15 సంవత్సరాలకే ప్రేమ ,సిగరెట్లు, డ్రగ్స్,నేరాలు వంటి వాటికి అలవాటు పడుతున్నారని సంస్కృతి,సాంప్రదాయాలు పట్టించుకోకపోవడం లేదనేది చేదు నిజం. క్రమశిక్షణ కరువు అనేది వ్యక్తిగత సమస్య కాదని. మొత్తం సమాజ ఆరోగ్యానికి సంబంధించిన అంశం. సాంకేతికత ప్రభావం పిల్లల జీవితాలను ప్రమాదంలో పడేస్తున్నాయి.ఈ సమస్యపై తక్షణమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిపికట్టుగా దృష్టి సారించి,అణకువ,సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం పిల్లలకు విలువలతో కూడిన జీవితాన్ని అందించేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**పిల్లలకు గౌరవ,మర్యాదలు అలవాటు చేయాలి**

**అంకతి లింగరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయులు**



రేపటి సమాజానికి కేవలం పూజలు ప్రార్థనలు మాత్రమే కాకుండా. బాధ్యత,మర్యాద,గౌరవం కష్టం, నష్టం,ఒర్పు,సహనం,స్త్రీభ్రాతృత్వం, కుటుంబ బంధాలు, దైవ భక్తి దేశ భక్తి వంటి విలువలను అలవాటు చేయ్యాలి. ఉపాద్యాయులను,పెద్దలను గౌరవంగా చూస్తే ప్రవర్తనలో మార్పులు వచ్చి.అది సమాజంలో గౌరవం పెంపొందించుకునేలా విద్యార్థులు,యువకులు నడుచుకుంటారు.తద్వారా వారికి గౌరవం లభిస్తుంది.

**తల్లిదండ్రులు సుచనతో ఉన్నత లక్ష్యం చేరుతాం**

**డాక్టర్ పెంట భాను శ్రీ**



విద్య నేర్పే గురువులు జన్మనిచ్చిన తల్లిదండ్రుల సూచనల మేరకు తమ లక్ష్యాన్ని ఎంచుకొని విద్యార్థి దశ నుండి గోలో ప్రకారం నడుస్తే భవిష్యత్తులో తాము ఎంచుకున్న లక్షం చేరవచ్చు. చెడు వ్యసనాలు,మంచి మిత్రుల ఎంపిక తప్పని సరిగా ఉండాలి. తల్లిదండ్రుల మాటను వింటేనే లక్షం చేరవచ్చు.

**పిల్లలను బాధ్యతాయుతంగా పెంచాలి**

**అలాల శంకర్ న్యాయవాది**



పిల్లలను గారాబంతో పెంచకుండా, కష్టం గురించి తెలిసేలా బాధ్యతాయుతంగా పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే, క్రమశిక్షణ అనేది వ్యక్తిగత సమస్య కాదని,మొత్తం సమాజ ఆరోగ్యానికి సంబధించిన అంశము, ఈ సమస్యపై తక్షణమే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,సమాజం కలిసికట్టుగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**భయంతోనే పిల్లలకు యువతకు,విద్యార్థులకు బాధ్యత లపై అవగాహన పెరుగుతుంది.**

**అనిల్ ఎస్ ఐ ఇబ్రహీంపట్నం**



యువతకు,విధ్యర్డులకు చెడు వ్యవసానలు తదితర అంశంపై ఇప్పటికే పలు మార్లు పోలీసు శాఖ అధ్వర్యంలో అవగాహన కార్యక్రమలు నిర్వహించాం. పిల్లలకు తల్లిద్రులు, ఉపాధ్యాయుల పట్ల భయం ఉన్నప్పుడే భాధ్యతలు తెలిసి వస్తాయి. తల్లిదండ్రులు ముందుగా టిచర్ అంటే గౌరవం, భయం ఉండేలా పిల్లలకు మానసిక తర్ఫీదు ఇవ్వాలి. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు దండించినా పెద్దగా పట్టించుకోవద్దు. పిల్లలు తల్లిదండ్రులు పిల్లలు రాత్రల్లు బయట తిరగకుండా చుసుకోవాలి.

## గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, అక్టోబర్ 27 :** కొడిమ్యాల మండల కేంద్రంతో పాటు మండలంలోని తిప్పాయిపల్లి, అప్పారావుపేట, డబ్బు తిమ్మయ్యపల్లి, రాంసాగర్, హిమ్మత్ రావుపేట, గంగారాతండా, చింతలపల్లి, కోనాపూర్, సూరంపేట గ్రామాల్లో సోమవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, సిఎసిఎస్ రవీందర్ రెడ్డిలు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్లు, ఏపిఎం ధ్యాన మల్లేశం,ఆర్నకరుణాకర్, సిసిలు శ్రీనివాస్, వీరాకుమార్, స్వరూప, కమలాకుమారి, విఓఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు పరిమితిని సడలించాలి

**చురకలు విలేకరి,రాయికల్, అక్టోబర్ 27 :** ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్మేందుకు కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకెళ్తే ఎకరాకు 18 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేస్తామని మక్క రైతులకు ఆంక్షలు విధించడం అన్యాయమని యూత్ కాంగ్రెస్ నాయకులు జకిలేటి హరీష్ రావు ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం,మద్దతు ధర కల్పించేందుకు మొక్క జొన్న పంట కొనుగోలు చేయడం శుభ పరిణామం అయినప్పటికి, కొనుగోలు లో మాత్రం ఎకరాకు 18 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామనే నిబంధన సబబు కాదన్నారు.ఒక్కో రైతు ఎకరాన దాదాపు 30 క్వింటాల్ వరకు మొక్క జొన్న పంట పండిస్తాడని,ప్రభుత్వం కేవలం 18 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామనడం శోచనీయం అన్నారు.మిగతా ధాన్యాన్ని రైతులు ఎక్కడ అమ్ముకోవాలని ప్రశ్నించారు.ప్రభుత్వం రైతుల కోసం చేసే పని గొప్పదైనప్పటికీ, అనాలోచిత నిర్ణయాలు,నిబంధనల వల్ల ప్రజలు,రైతులు అవస్థలు పడుతున్నారని,ప్రభుత్వం ఇట్టి నిబంధన ఎత్తివేసి రైతుల నుండి పూర్తి ధాన్యం కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఇద్దం సుధీర్ రెడ్డి,గుజ్జుల కిరణ్ రెడ్డి,బేతి మల్లారెడ్డి,అంబల రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ



**చురకలు విలేకరి,మల్లాపూర్, అక్టోబర్ 27 :** మల్లాపూర్ నూతన ఎంపీడీవోగా ఇటీవల గ్రూప్ 1లో ఉద్యోగం పొందిన అలువాల శ్రీకాంత్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో పెగడపల్లికి బదిలీ అయ్యారు.కాగా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలను తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులు సత్యం సేవలు వెలకట్టలేనివి



**చురకలు విలేకరి,కొడిమ్యాల,అక్టోబర్ 27 :** ప్రధానోపాధ్యాయులు సత్యం సేవలు వెలకట్టలేనివని తిప్పాయిపల్లి గ్రామస్తులు అన్నారు.సోమవారం కోడిమ్యాల మండలంలోని తిప్పాయిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న చిట్టంపల్లి సత్యం పదవివిరమణ పొందగా,గ్రామస్తులు ఆయనను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు సత్యం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు నిత్యం కృషి చేశామని,నిరుపేద విద్యార్థులకు ఆర్థికంగా సాయం అందించారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ పూర్వ ఉపాధ్యాయుడు రమేష్ మృతికి సంతాపం

## -పలువురి పరామర్శ



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 27 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు,శ్రీ సరస్వతి శిశు మందిరి పూర్వ ఉపాధ్యాయుడు బాగానారపు రమేష్ (రమేష్ ఆచార్య) ఇటీవల (శనివారం) ఉదయం మృతి చెందారు. అయన అంత్యక్రియలు హనుమకొండలో జరిగాయి. హుజురాబాద్‌కు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు అయన భౌతికకాయానికి నివాళులర్పించారు. అయన సతీమణి ఉపాధ్యాయిని సంధ్యారాణితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ సేవలను పలువురు శిశుమందిర్ పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అయన ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని, వారంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. నాటి శిశుమందిర్ రోజులను పలువురు గుర్తు చేసుకున్నారు.రమేష్ ఆచార్య తెల్లని లాల్చీ ధోతి ధరించి ఎప్పుడు నవ్వుతూ కనిపించేవారని,యోగ ఛాప్, ఘోష్ నేర్పించేవారని, విద్యకు, సంస్కృతికి సంబంధించిన పాటలు బాగా పడేవారని, విద్యార్థులకు నేర్పేవారని, విద్యార్థులతో పాటు తల్లిదండ్రుల తోను ఎప్పుడు గౌరవంగా ఉండేవారని గుర్తుచేసారు. విద్యార్థులను అయన క్రమశిక్షణకు మారుపేరుగా తీర్చిదిద్దారని అయన లేని లోటు పూడ్చలేనిదని పలువురు పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా పలువురు రమేష్ మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. ఎన్నారైలు నాగమల్ల శ్రీనివాస్,ఆలేటి శ్రీరామ్ రెడ్డి, కుడికాల పుండరీకం, తహసీల్దార్ పోతిరెడ్డి రవీందర్, న్యాయవాది గుర్రం శ్రీనివాస్, కొండల్ రెడ్డి, దేవేందర్,ముషం వెంకటేశ్వర్, గోలి రవీందర్,శివ ప్రసాద్, నీటిపారుదల డిప్యూటీ ఈఈ బండారు సత్యనారాయణ,భూపతి శ్రీనివాస్, దేవోజుల శ్రీనివాస్,గోలి సురేష్, కె మాధవి,జయ,సుజాత, వెనిశెట్టి వెంకటేశ్వర్లు,ఎంపటి సుధీర్, ప్రతాప తిరుమల రెడ్డి, లాల్ మహమ్మద్, పొన్నోజు సంతోష్ కుమార్,వెలగందుల సాగర్,పూర్వ ఉపాధ్యాయులు కళ్లెపు సుధాకర్ రావు,రమేష్,వెంకట్ రెడ్డి, హనుమా రెడ్డి,అనంతుల నాగేందర్, శ్యామసుందర్ రావు,లక్ష్మయ్య,నాగయ్య తదితరులు రమేష్ ఆచార్య మృతికి సంతాపం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# సావిత్రిబాయి ఫూలే స్ఫూర్తితో బీసీ పోరాటం

## -పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 27** : సావిత్రి భాయి పూలే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం,రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా పోరాటం చేస్తామని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ దాసరి ఉష తెలిపారు.జిల్లాలోని బీసీ కుల సంఘాలు,మైనారిటీ సంఘాల నాయకులతో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీలో చేసిన 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం 50శాతం పరిమితి కారణంగా హైకోర్టులో స్టేకు గురైందని తెలిపారు. రిజర్వేషన్లు రాజకీయ పార్టీలు ఇచ్చే భిక్ష కావని,బీసీల జనాభా ఓట్ల బలం ఆధారంగా చట్టంలో మార్పు చేసి, రాజ్యాంగబద్ధం గానే తమ వాటాను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. గతంలో బంద్‌కు లభించిన మద్దతును ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఈ ఉద్యమానికి ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణాల్లోని పేదల మద్దతు కూడా కావాలని కోరారు. త్వరలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తామని, ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయి లోనూ తీసుకెళ్తామని ఉష ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని ఉషకు మద్దతు ప్రకటించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం

## -సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
## -కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం
## -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 27** : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి రైతుకు న్యాయం జరుగుతోందని అలాగే సన్న వడ్లకు బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దే అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం పాలకుర్తి గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ తో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి మరియు కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును వివరించారు. ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగే విధంగా అన్ని సదుపాయాలు కల్పించనున్నామని హామీ ఇచ్చారు.అలాగే, పాలకుర్తి ప్రాంతం పచ్చని ధాన్య గోదాముగా పేరు తెచ్చుకోవాలంటే రైతులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు, రైతు భీమా, సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు మరియు ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మనాలి ఠాకూర్ మాట్లాడుతూలి , గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు మరియు సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక రైతులతో సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# న్యాయవాది గౌరు సమ్మిరెడ్డికి మాతృ వియోగం

## -పలువురి పరామర్శ



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్,అక్టోబర్ 27 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది గౌరు సమ్మిరెడ్డి మాతృమూర్తి గౌరు వజ్రమ్మ (95) ఈ నెల 25 న వృద్ధాప్య సమస్యలతో మృతి చెందారు. కాగా సమ్మిరెడ్డి తో పాటు వారి కుటుంబాన్ని పలువురు సోమవారం పరామర్శించారు. వజ్రమ్మ చిత్రపటం వద్ద పూలతో నివాళులర్పించారు.వజ్రమ్మ మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.వజ్రమ్మ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో సీనియర్ పాత్రికేయులు కోరెం సుధాకర్ రెడ్డి,తిరునగరి ఆంజనేయులు,వ్యాపారవేత్త వీరెల్లి తిరుపతి రెడ్డి (ఆముదాలపల్లి),పిన్ రెడ్డి తిరుపతి రెడ్డి(సిర్సపల్లి),పూదరి రవీందర్ గౌడ్(ఆముదాలపల్లి)తదితరులు ఉన్నారు.పలువురు న్యాయవాదులు,ప్రముఖులు, గ్రామస్తులు గౌరు సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉన్నారు.

# ఈనెల 30న ముల్కలపల్లిలో పౌర హక్కుల దినం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 27 :** కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముల్కలపల్లి లో ఈనెల 30న పౌర హక్కుల దినం నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ ముస్త్యాల వాసంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పౌరహక్కుల దినోత్సవము కమాన్ పూర్ మండలము ముల్కలపల్లి గ్రామము-పెడ్యూల్డ్ కులములు మరియు పెడ్యూల్డ్ తెగల జాతులపై అంటరానితనం నిర్మూలన దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.పై సందర్భము పురస్కరించుకొని తెలియజేయునది ఏమనగా, తేది.30.10.2025 గురువారం రోజున ఉదయము.11.00 గుంటలకు "పౌర హక్కుల దినోత్సవం" ను ముల్కలపల్లి గ్రామము లోని యస్.సి. కాలనీ యందు జరుపబడును. ఇట్టి కార్యక్రమములో షెడ్యూల్డ్ తెగల జాతులపై గ్రామములో అంటరానితనం, దేవాలయము లోనికి ప్రవేశము,హొటల్ లలో రెండు గ్లాసుల పద్ధతి, ప్రభుత్వ కొళాయిల వద్ద ఏవేని అప్పృశ్యత మొదలగు, వాటిని నిర్మూలించుటకు పౌర హక్కుల దినోత్సవము జరుపబడును. కావున ఇట్టి పౌర హక్కుల దినోత్సవం నకు సకాలములో హాజరవ్వాలని కోరారు.

# నేడు సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 27 :** కమాన్ పూర్ మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పరమేశ్వర ఆగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ జిన్నింగ్ మిల్లులో మంగళవారం సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం చేయడం జరుగుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కొనుగోలు ప్రారంభమవుతుందని కనీస మద్దతు ధర 8110 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని రైతులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి భారీ ఎత్తున తల్లి రావాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఈ కొనుగోలు జరుగుతాయని పేర్కొన్నారు.

# కురుక్షేత్ర మహాసంగ్రామంలో భగవంతుడు ధర్మం వైపు నిలిచాడు

**-బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 27 :** కురుక్షేత్ర మహాసంగ్రామంలో భగవంతుడు ధర్మం వైపు నిలిచాడని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్‌శర్మ అన్నారు. సత్సంగ సదనం శ్రీ సరస్వతి గోవిందా రాజుల చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవంబర్ 1వ తేదీ వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆధ్వర్యంలో నిర్వహిస్తారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగ సధనం 65వ వార్షికోత్సవ వేడుకల్లో బాగంగా సోమవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ప్రాళ్ళదుడు హిరణ్యకశపుని వదింపు గురించి కీర్తిశేషులు బ్రహ్మశ్రీ మల్లాది చంద్ర శేఖర శాస్త్రి గారి ప్రియ శిష్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రిపెల్లి మహేశ్వర శర్మ పరీక్షిత్ మహారాజుకు సుఖదేవుడు చెప్పిన కథ వృత్తాంతాన్ని కళ్ళ ముందు జరిగినట్టు కథ సారాంశాన్ని వివరించారు.జ్ఞానుడు అంటే కేవలం చదువుకున్నవాడే కాదు మంచి విజ్ఞాన లక్షణాలున్న సంపన్నుడు జ్ఞానుడన్నారు బ్రహ్మదేవునికి సైతం కేవలం100 సంవత్సరాల ఆయస్సు ఉందని మరణాన్ని జయించిన వాడు ఒకే ఒక్కడు మృత్యుంజయుడు మాత్రమేనని ఆధ్యాత్మికం చెబుతుందన్నారు. మానవులకు భాగవతం 9మంచి మార్గాలను చూపినాడన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తకోటికి తీర్థ ప్రసాదాలు వితరణ చేసి మధ్యాహ్నము భోజన వసతులు కల్పించారు.ఈ కార్యక్రమంలో సత్సంగ సదన అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, గ్రామ పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ ప్రతినిధులు భూపతి సార్,గుండం రాజి రెడ్డి,గంప నాగేంద్రం గుప్తా, అనంతరెడ్డి,సంజీవరెడ్డి ద్యాపదేవయ్య యాదవ్,రాము గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 27 :** సింగరేణి సంస్థ అన్ని ఏరియాల వ్యాప్తంగా ఈనెల 27 నుండి నవంబర్ 2 వరకు నిర్వహించనున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా సోమవారం నాడు జి.ఎం కార్యాలయంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించి, సత్యనిష్ట ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం ఉద్యోగులకు అవగాహన కల్పించడం కోసం విడుదల చేసిన గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "విజిలెన్స్: మన అందరి ఉమ్మడి బాధ్యత" అనే అంశంపై ఈ అవగాహన వారోత్సవాలను జరుపుకుంటున్నామని,అవినీతి వ్యతిరేక ప్రచారానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ మద్దతు తెలుపుతుందని,ప్రతి ఉద్యోగి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు నష్టం వాటిల్లే ఘటనలు అరికట్టడంలో తమవంతు కృషి చేయాలని,రానున్న రోజుల్లో సింగరేణి సంస్థను అత్యున్నత శిఖరాలకు తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతి ఉద్యోగికి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.దీనిలో భాగంగా ఉద్యోగులకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సింగరేణిలో అవినీతిని పారద్రోలడంతో పాటు ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించడం, అక్రమాలకు తావు లేకుండా చూసేందుకు విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా,ఎలాంటి స్వార్థం లేకుండా పని చేసినప్పుడే అవినీతిని అరికట్టగలమని అన్నారు.ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరైపని గంటలను సంపూర్తిగా సంస్థ కోసమే వినియోగించాలన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకుడు ఎం.రామచంద్రారెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. వెంకట రమణ,ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర్ బాబు,ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ, అధికారులు రాజేంద్ర కుమార్, రాజారెడ్డి, మురళికృష్ణ, కె.ఐలయ్య, వి. సునీల్ ప్రసాద్, ఆర్.రాజేశ్వరి, ఇతర అధికారులు, జి.ఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సౌకర్యార్థమే కొనుగోలు కేంద్రానికి భూమి ఇవ్వడం జరుగుతుంది

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 27 :** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామ పంచాయితీ మారుతి నగర్ రైతుల కోసమే వరి కొనుగోలు కేంద్రానికి తాత్కాలికంగా భూమి ఇవ్వడం జరుగుతుందని రేండ్ల శారద కుమార్ స్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కేశవ ఇండస్ట్రీస్ స్థలాన్ని తమ పరిధిలో ఉండగా రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గతంలో లాగే ఈసారి కూడా కల్వచర్ల గ్రామ రైతులు వరి కొనుగోలు కేంద్రానికి రైతుల అవసరాల నిమిత్తమే ఇవ్వడం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని అలాంటి ప్రచారాన్ని పరిగణలోకి తీసుకోకూడదని ఆయన అన్నారు. అలాగే నా భాగస్వాములైన రావికంటి సతీష్ గర్రెపల్లి రమేష్ సైతం వారి అంగీకారంతోనే రైతులకు ఇవ్వడం జరుగుతోందని అన్నారు.

## ఘనంగా సనత్ కుమార్ పుట్టినరోజు వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 27 :** బిజెపి నాయకులు యువ పారిశ్రామికవేత్త రేండ్ల సనత్ కుమార్ పుట్టిన రోజు వేడుకలు రామగుండం కార్పొరేషన్ ఎనిమిదవ కాలనీలో ఆకుల శశి కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.యువపారిశ్రామిక వేత్త,మంథని నియోజకవర్గ కల్వచెర్ల వాస్తవ్యులు బీజేపీ సీనియర్ నాయకులు రేండ్ల సనత్ కుమార్ జన్మదినము సందర్భంగా వీర్లపల్లి గ్రామంలో ని ఈశ్వర కృప వృద్దాశ్రమం లో వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయడంతో పాటు 50కిలోల బియ్యాన్ని వృద్ధాశ్రమానికి అందించడం జరిగింది. శనత్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూకిరి రాజు,ఆకుల శశికుమార్,బండి రంజిత్,ఆకుల కుమార్ గౌడ్,ఐలవేని అనిల్ కుమార్,మండ సాయి ప్రణీత్,ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు మాధవరెడ్డి,వెంకటయ్య గౌడ్,గంట సత్తయ్య మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ భూములు మాత్రమే తీసుకుంటామంటే ఊకునేది లేదు

**-రామయ్యపల్లి గ్రామాన్ని కూడా సింగరేణి సేకరించాలి**

**-సింగరేణి విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేస్తాం: మాజీ ఎంపీపీ అరెల్లిదేవక్క కొమురయ్యగౌడ్**



**చురకలు కమాన్‌పూర్ అక్టోబర్ 27 :** పెద్దపల్లి జిల్లా లో సింగరేణి ఓసీపీ టూ విస్తరణ కోసం సింగరేణి యాజమాన్యం రామగిరి మండలం రాజాపూర్ గ్రామంతోపాటు 444 ఎకరాల భూమిని తీసుకుంటామని ప్రతిపాధిస్తున్నట్టు సింగరేణి జీఎం చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు రామగిరి మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.లి సింగరేణి ఓసీపీ టూ విస్తరణలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బుధవారంపేట, రాజాపూర్ గ్రామాల పరిధిలోని 708 ఎకరాల వ్యవసాయ భూమిని గతంలో సింగరేణి అధికారులు స్వాదీనం చేసుకున్నారు. దీనిపై రెండు గ్రామాల రైతులు కోర్టుకు వెళ్లగా ఆ భూమిని తిరిగి రైతులకు ఇవ్వడం జరిగింది. తదురపరి 88 ఎకరాలను మాత్రమే తీసుకున్న సింగరేణి అధికారులు.. ఇప్పుడు మరోసారి కుట్రపూరితంగా రాజాపూర్ గ్రామాన్ని మాత్రమే తీసుకుంటామని చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజాపూర్ గ్రామాన్ని తీసుకుంటామని చెప్తున్న సింగరేణి అధికారులు.. రామయ్యపల్లి గ్రామాన్ని తీసుకోకుండా కేవలం రామయ్యపల్లి గ్రామ పరిధిలోని వ్యవసాయ భూములను మాత్రమే తీసుకోవడం వల్ల గ్రామస్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పెద్దంపేట, వన్నూర్, మంగళ్ పల్లి, వీర్లపల్లి, వకీల్ పల్లి గ్రామాల ప్రజలు పడ్డ ఇబ్బందులను కండ్లారా చూసిన మేము ఎట్టిపరిస్థితిలో అటువంటి సమస్యలను ఎదుర్కోనేందుకు సిద్దంగా లేమని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు మా వ్యవసాయ భూమలు సేకరించే ప్రతిపాదనను విరమించుకోవడమో.. లేదంటే మా గ్రామాన్ని సైతం తీసుకుని గ్రామస్థులకు తగు రీతిలో న్యాయం చేయడమో ఏదో ఒకటి చేసే విధంగా అడుగులు వేయాలని హితవు పలికారు.అలా చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ ప్రకటించి సింగరేణి విస్తరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. పోరాటాలు మా ఊరి ప్రజలకు కొత్త కాదని, గతంలో దొరలను,పోలీస్ ను సైతం ఉరికించిన చరిత్ర గ్రామానికి ఉందనే విషయాన్ని సింగరేణి అధికా రులు గమనంలోకి తీసుకోవాలని సూచించారు.

# మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించాలి



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ అక్టోబర్ 27 :** తిమ్మాపూర్ మండల కేంద్రంలో నేలకోల్పిన మహనీయుల విగ్రహాలకు వేసిన ముసుగులు తోలగించి గౌరవంగా ఆవిష్కరించాలని రాజకీయ పార్టీలు, దళిత, అంబేద్కర్ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక అంబేద్కర్ మండల భవనంలో అన్ని రాజకీయ ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్కపెల్లి సంపత్, మాతంగి శంకర్, మేడి అంజయ్యలు మాట్లాడారు .. గత కొన్ని సంవత్సరాలుగా మహనీ యుల విగ్రహాలకు ముసుగులు వేసి ఆవిష్కరణ చేయకుండా అవమానిస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా ఎస్సీ రిజర్వేషన్ పై గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించక పోవడం అన్యాయం అని అన్నారు. గత 7 నేలల క్రితం రాజకీయ పార్టీలు, దళిత, ప్రజా సంఘాలతో జేఏసీ ఏర్పాటుచేసి 18 రోజులు రిలే నిరాహారదీక్షలు చేపట్టాగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మంత్రి పోన్నం ప్రభాకర్ గార్లు నేల రోజుల సమయంలో విగ్రహాలను ఆవిష్కరిస్తామని దీక్షలు విరమింపజేశారని అన్నారు అప్పటి నుండి ఇప్పటివరకూ విగ్రహాలను ఆవిష్కరించి కోల్పోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే గారు విగ్రహాలను వేంటనే గౌరవంగా ఆవిష్కరించాలి కోరారు లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సూగుర్తి జగదీశ్వర చారి, కనకం రాములు, మాతంగి అశోక్, రెడ్డిగానీ రాజు, అలువాల శంకర్, బోర్ర రవి, కన్నం లక్ష్మన్, ఎల్కపెల్లి సూర్య, పారునంది జలపతి, కామేర వేంకటేష్, మాతంగి హరీష్, నగునూరి వంశీ, సిరిసిల్ల నర్సయ్య, నగునూరి శ్రీనివాస్, సిరిసిల్ల అంజయ్య, బోర్ర అజిత్, ఉప్పులేటి శంకర్, ఎల్కపెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు అండగా ఉంటాము.. ఆదరించండి..

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి, కరీంనగర్, అక్టోబర్, 27 :** అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి వెలిచాల టవర్ సర్కిల్, ప్రకాశం గంజు శాస్త్రి రోడ్‌లో విస్తృతంగా ప్రచారంఅర్బన్ బ్యాంకు నిర్వహణలో వ్యాపారుల పాత్ర కీలకమనీ,నీతిమంతమైన సేవలందించేందుకు తమ ప్యానెల్ కు వ్యాపార వాణిజ్య ప్రతినిధులు మద్దతుగా నిలిచి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో వ్యాపారస్తుల సహకారం ఎంతో అవసరమని తమ ప్యానెల్‌ను దీవించాలని కోరారు. వ్యాపారులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు.ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని మీ ముందుకు వచ్చామని తెలిపారు.సోమవారం సాయంత్రం కరీంనగర్‌లోని ప్రముఖ వాణిజ్య వ్యాపార ప్రాంతాలైన టవర్ సర్కిల్ ప్రకాశం గంజి శాస్త్రి రోడ్‌లో వెలిచాల రాజేందర్ రావు అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు.వర్తకులు.. వ్యాపారస్తులు .. వివిధ రంగాల్లో నిష్ణాత్ములైన ప్రముఖులను రాజేందర్ రావు కలిసి అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో తమ ప్యానెల్ కు మద్దతు తెలిపాలని విజ్ఞప్తి చేశారు. ఎందుకోసం తమ ప్యానల్‌ను గెలిపించాలో వారికి పూర్తిగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ తమ ప్యానెల్‌లో అన్ని వర్గాలకు పెద్దపీట వేశామని సామాజిక న్యాయం పాటించామని తెలిపారు.తమ ప్యానల్ అభ్యర్థులు నీతిగా నిజాయితీగా అంకితభావం మంచి ఆలోచన వ్యక్తిత్వంతో పాటు సామాజిక సేవ చేయడంలోనూ ముందున్నారని పేర్కొన్నారు.అలాంటి వారిని అర్బన్ బ్యాంకు పాలకవర్గంలో ఉంచాల్సిన బాధ్యత వ్యాపారస్తులు,అర్బన్ బ్యాంక్ ఓటర్లకు ఉందని రాజేంద్రరావు తెలిపారు.అర్బన్ బ్యాంకును బ్యాంకు గానే అభివృద్ధి చేస్తామని రాజకీయ ప్రమేయం లేకుండా అభివృద్ధి బాట పట్టిస్తామని పేర్కొన్నారు.గతంలో పలు ఆరోపణలు వచ్చినట్లుగా కాకుండా చిన్న అవినీతి మరక అంటకుండా సేవలందించేందుకు తాను బాధ్యత వహిస్తానని హామీ ఇచ్చారు. వ్యాపారులు వర్తకులు వాణిజ్య ప్రతినిధులు అర్బన్ బ్యాంక్ ఓటర్లు తమ అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని రాజేందర్ రావు కోరారు.గతంలో పనిచేసిన వారే మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతున్నారనీ, మరోసారి మోసపోవద్దని సూచించారు. వెళ్లినా ప్రతిచోట తమ ప్యానెల్‌కు అర్బన్ బ్యాంకు ఓటర్లు..వాకర్సు.. పెద్దలు అండగా నిలుస్తామని ముందుకు వస్తున్నారని ఇది తమకెంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు.ఎక్కడికి వెళ్లినా అర్బన్ బ్యాంక్ ఓటర్లు బ్రహ్మ రథం పడుతున్నారని తమ ప్యానెల్ అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి,ఇ లక్ష్మణ్ రాజు,అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే..పల్లె పల్లెకు ప్రణవ్

**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**-సీనియర్లకు ప్రాధాన్యత ఇస్తాం**

**-కోవర్టు రాజకీయాలపై నిఘా**

**-ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకోవాలి : ప్రణవ్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 27 :** గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని, సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటించారు. కార్యకర్తలతో ప్రజలతో మాట్లాడారు. సమస్యలపై అధికారులతో చర్చించారు.పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా కోరారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ. 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు.లబ్ధిదారులు చెక్కులను బ్యాంక్‌లో డిపాజిట్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిందని,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని,పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న బియ్యం, రుణమాఫీ,200యూనిట్ల ఉచిత విద్యుత్ ,ఆరోగ్య శ్రీ పథకం పెంపు లాంటి పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభించిందని, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత ప్రయాణం లాంటివి విజయవంతంగా అమలు చేశామని గుర్తు చేశారు.ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.కోవర్ట్, గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సీనియర్లకు, ప్రజా బలం కలిగిన వారికి తప్పకుండా ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పేటలో పోలీసుల సైకిల్ ర్యాలీ





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 27 :** పోలీస్ అమర సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఎల్లారెడ్డి పేటలో పోలీసులు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఎల్లారెడ్డిపేట సి ఐ బి.శ్రీనివాస్,ఎస్ ఐ రాహుల్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభం అయింది. సైకిల్ పై పోయి రావడం దాదాపు మూడు కిలోమీటర్ల వరకు సాగిన ర్యాలీలో పోలీస్ స్టేషన్లోని అందరూ పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీ పోలీస్ అమర వీరులను స్మరించుటకు నిర్వహించినట్లు సి ఐ శ్రీనివాస్ తెలిపారు.పోలీసులకు ప్రజలు అన్ని విధాల సహరిస్తున్నారని అందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ



**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పైడిమడుగు గ్రామంలో వేముల లక్ష్మీపతి -లక్ష్మీదేవి మెరిట్ అవార్డు ఫౌండేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో ఎనిమిదవ తరగతి విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.ఆనంద్ ఎన్ఎంఎంఎస్ ఇన్‌చార్జ్ ఎక్కల దేవి ఉపాధ్యాయులు బాలాజీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను వేముల లక్ష్మీదేవి మరి వేముల శివకుమార్ ఫౌండేషన్ సభ్యుల చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థికి రూ.48,000 స్కాలర్షిప్ లభిస్తుందని పేర్కొన్నారు.

# మాదాపూర్‌లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామంలో డీఆర్‌డీఓ రఘువరన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, ఏపీఎం మమతల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర వద్దే ధాన్యం విక్రయించాలన్నారు.కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీలు చేపూరి కృష్ణరెడ్డి పడాల లచ్చయ్య మాజీ సర్పంచ్ దారిశెట్టి గణేష్ కొక్కెర గంగామల్లయ్య బండి తిరుపతి దాసరి రాజేష్ శివరాత్రి రవి ఇమ్మడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోటిలింగాలలో గోదావరి హారతి



**చురకలు,విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గోదావరి తీరంలోకార్తీకమాసంపురస్కరించుకొని సోమవారంసాయంత్రం ఆలయ చైర్మన్ పూదరి రమేష్, కార్యనిర్వాహనాధికారి కాంతా రెడ్డి, ఆధ్వర్యంలో అర్చకులు గోదావరికి మహాహారతి కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపికా జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీమండలఅధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి,ఆలయ ధర్మకర్తలు,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్

**-ప్రజలకు సత్వర న్యాయం**
**విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి సారించాలి**
**-మహిళల భద్రతకు ప్రాధాన్యం**
**-నేరాల నియంత్రణకు కఠిన చర్యలు అవసరం**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 27 :** జగిత్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్టేషన్ లోని వివిధ విభాగాలు రికార్డులు రిజిస్టర్లు క్రైమ్ రికార్డులు జనరల్ డైరీ ఆర్మ్ రూమ్ స్టోర్స్ లాకప్ రూమ్‌లను పరిశీలించారు. పెండింగ్ కేసులపై సమీక్ష జరిపి విచారణలో ఉన్న కేసుల పురోగతిని తెలుసుకున్నారు స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు నేరాల స్థితిగతులపై స్థానిక అధికారులతో చర్చించారుఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలి ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరగేలా చర్యలు తీసుకోవాలి అని సూచించారు గతంతో పోలిస్తే నేరాల రేటు తగ్గిందని ప్రజలు పోలీసులపై విశ్వాసం ఉంచి అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని పిలుపు నిచ్చారు. అలాగే మహిళల భద్రత సైబర్ నేరాల నియంత్రణ మాదకద్రవ్యాల నిర్మూలన యువతలో చట్టం పట్ల గౌరవ భావన పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు కేసుల విచారణలో వేగం సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని సూచించారు. పోలీస్ సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రిసెప్షన్ విభాగాన్ని పరిశీలించిన ఎస్పీ, మహిళా కానిస్టేబుళ్లతో మాట్లాడి పిటిషన్ మేనేజ్‌మెంట్‌లో నమోదు చేసిన వివరాలు తనిఖీ చేశారు. ప్రతి దరఖాస్తుదారుడికి రిసిప్ట్ ఇవ్వడం తప్పనిసరి అని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ఫైల్స్‌ను క్రమపద్ధతిలో నిల్వ చేయడం వంటి 5S విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. తనిఖీ అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటారు పచ్చదనం పరిశుభ్రత కోసం ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాములు డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సీఐలు సురేష్ అనిల్ కుమార్ ఎస్సైలు చిరంజీవి రామచందర్ శ్రీధర్ రెడ్డి నవీన్ కిరణ్ కుమార్ రాజు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థులు మాదకద్రవ్యాలకు

# దూరంగా ఉండాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 27 :** విద్యార్థులకు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని బీర్పూర్ ఎస్ఐ రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాలకు నిర్ములనకు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అమ్మకం,వినియోగం సమాచారాన్ని పోలీసులకు అందించాలని, విద్యార్థుల కు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు సమాజానికి నష్టం కలిగిస్తున్నాయ న్నారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ శైలజ, స్టూడెంట్ కౌన్సిలర్ మేఘ శ్యాం,సఖి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 27 :** ఎల్లారెడ్డిపేట మండలం లో ఐకెపి సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం సోమవారం రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుజాత తో పాటు కొనుగోలు కేంద్రాలు పరిశీలించి రైతులకు మనోధైర్యం కల్పించారు. అకాల వర్షాల వలన రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్న మాట వాస్తవమేనని, రైతులు కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన వరి ధాన్యాన్నిరైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు. సన్న ధాన్యం పండించినరైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురయినా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోఏ ఏం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్ కాంగ్రెస్ పార్టీ, నాయకులు బండారి బాల్రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్య నేరం

**-జిల్లా వైద్యాధికారిని వాణిశ్రీ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 27 :** లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరం అని పెద్దపల్లి జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ వాణిశ్రీ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ మంథని పట్టణము లో గల వివిధ ప్రైవేటు ఆస్పత్రులను, క్లినికల్ ల్యాబ్ లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ ఉన్నదా, టారిఫ్ బోర్డు (ధరల పట్టిక) ప్రదర్శించరా లేదా , ఇతర నిబంధనలు పాటించు చున్నారా అనే వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంథని లో రెండు హాస్పిటల్ లకు రిజిస్ట్రేషన్ లేనట్టు గుర్తించామని, ఒక హాస్పిటల్ అడ్రస్ మారింది అని, రిజిస్ట్రేషన్ లో అడ్రస్ మార్పు చేసుకోలేదని గుర్తించి వారికి నోటీస్ లు జారీ చేశామని అని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు విధిగా తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 మరియు రూల్స్ 2022 ప్రకారం తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి అని అన్నారు. లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీ రాములు,వైద్య అధికారీ డా. లక్ష్మీ భవానీ, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఎస్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మహిళా టీచర్ పై దాడి..

## నల్ల బ్యాడ్జితో నిరసన వ్యక్తం



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 27 :** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రములో ప్రాథమిక పాఠశాల టీచర్‌పై పోలీసు కానిస్టేబుల్ దాడి చేయడంతో దాడికి నిరసనగా సోమవారం మండలంలోని హిమ్మత్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం,ఉపాధ్యాయిని రజిత అంగన్వాడీ టీచర్ స్వరూపలు ఉన్నారు.

# కనుకులగిద్దలో నానో యూరియా వాడకంపై ప్రదర్శన



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 27 :** హుజురాబాద్ మండలం కనుకుల సోమవారం నానో యూరియా వాడకంపై రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శన వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. రైతు వెంకటరామిరెడ్డి పొలంలో ఈ ప్రదర్శన జరిగింది. నానో యూరియా వాడిన క్షేత్రానికి, ఘన యూరియా వాడిన క్షేత్రానికి మధ్య దిగుబడి, పంటలో నాణ్యతాపరమైన తేడాలను వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట శాస్త్రవేత్తలు సంయుక్తంగా పరిశీలించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వరి నాటిన 40 రోజుల నుండి 60 రోజుల వ్యవధిలో నానో యూరియాను ఎకరానికి ఒక 500 ఎం ఎల్ బాటిల్ చొప్పున పిచికారి చేయడం వలన యూరియా వేయకుండానే మంచి పంట దిగుబడి సాధించాలని యూరియా వాడిన పొలం కన్నా.. నానో యూరియా వాడిన పొలంలోఎకరానికి నాలుగు బస్తాల వరకు అధిక దిగుబడి సాధించానని వివరించారు. చీడ పీడల సమస్య నుంచి కూడా కొంతవరకు తగ్గుముఖం పట్టిందని తెలిపారు. నానో యూరియాను పురుగు మందులలో కలిపి వాడటం వలన తనకు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గిందన్నారు. ఈ ప్రదర్శనలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి తమ యొక్క అనుభవాన్ని జోడించి పంట సాగు చేస్తే మంచి ఫలితాలు పొందుతారన్నారు. పచ్చి రొట్ట ఎరువులు, నానో యూరియా వాడటం వలన రసాయన ఎరువులు అధిక మోతాదు వాడకుండా ప్రతి రైతు మంచి దిగుబడి సాధించవచ్చని తెలిపారు. హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత గారు మాట్లాడుతూ ఖరీఫ్ పంటలో రైతులు యూరియా కొరత ఏర్పడినప్పుడు నానో యూరియాను విరివిగా వాడారని దాని ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని రైతులందరూ నానో యూరియా వాడి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, ఇఫ్కో సంస్థ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ కృపా శంకర్, సేల్స్ మేనేజర్ బాలాజీ, వ్యవసాయ విస్తరణాధికారి అనూష, ఇఫ్కో సిబ్బంది, కనుకుల గిద్ద, జూపాక, రంగాపూర్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.